# దీక్ష

## మహిళా వెల్ఫేర్ సొసైటీ & మండలి

DMWS&M

**మహిళా శక్తిపై విశ్వాసం!**
**సమాజ సౌభాగ్యమే లక్ష్యం!**

## పరిచయం:

మహిళా సాధికారతే ధ్యేయంగా దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ & మండలి సం.1999 న మహిళలు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతులు, విద్యార్థుల, యువకుల మరియు రైతులకు సంక్షేమం మరియు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా వీరసాగరం గ్రామం, బాడంగి మండలం, విజయనగరం జిల్లాలో ఆవిష్కరించబడింది.
ఈ సంస్థ మహిళల స్వావలంబన, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్ర్యం, నైపుణ్యాభివృద్ధి, మరియు సుస్థిర జీవనాన్ని అందించాలన్న తపన కలిగిన మహిళలు ఒక బృందంగా ఏర్పడి షాపించుకున్న సంస్థ దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ & మండలి.

## సంస్థ స్థాపన ఉద్దేశ్యం:

మహిళలు మరియు వెనుకబడిన తరగతుల కుటుంబాలకు జీవనోపాదులను కల్పించుట ద్వారా వారి యొక్క జీవన మరియు జీవిత విధానాలను సుస్థిరం చేయడం.

## మా స్వప్నం:

- సం.2040 నాటికి పదివేల కుటుంబాలు మెరుగైన నాణ్యమైన జీవనం గడుపుతారు.
- మహిళలు, గిరిజన మరియు గ్రామీణ కుటుంబాలచే గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారుచేయబడి విజయవంతంగా అమలుచేయబడతాయి
- ప్రతి కుటుంబం యొక్క వార్షికాదాయం రూ.3.0 లక్షలకు చేరుతుంది. కుటుంబ మొత్తం ఖర్చులో ఆరోగ్యానికయ్యే ఖర్చు 5% కంటే తక్కువ ఉంటుంది.
- సాంప్రదాయ మరియు సాంస్కృతిక కళలు, విలువలు గౌరవించబడి అధిక ప్రాధాన్యతతో సుస్థిరపరచబడతాయి
- బడిమానేసిన బడిఈడు పిల్లలందరూ తిరిగి బడిలో చేరి తరువాతి తరగతులు అభ్యసిస్తారు. గౌరవప్రదమైన, సాధికారతతో కూడిన వాదనలు వినిపించడం ద్వారా మహిళలు, గిరిజనులు వారి హక్కులు సాధించుకుంటారు.
- రైతులు ముఖ్యంగా గిరిజన రైతుల వ్యాపార సామర్థ్యాలు పెరిగి అదనపు ఆదాయం పొందుతారు. FPO లకు జాతీయ స్థాయి వనరుల మరియు శిక్షణా కేంద్రం రూపుదిద్దుకుంటుంది.
- వ్యర్థ మరియు చెత్త నుండి సంపద సృష్టించబడి హరిత గ్రామాలు రూపుదిద్దుకుంటాయి.
- దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ & మండలి స్వశక్తితో అద్వితీయమైన శక్తిగా మారి నిరంతరం ప్రజల శ్రేయస్సు కై పనిచేస్తుంది.

మా మార్గం:

- గ్రామాన్ని కేంద్రంగా తీసుకుని ప్రజలు, ప్రభుత్వం, ప్రవైట్ సంస్థల మరియు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఉమ్మడి ప్రయత్నాలు, చర్యల ద్వారా మా స్వప్నాలను సాకారం చేయడం.
- మా కృషి : సమగ్ర వ్యవసాయాధారిత జీవనోపాదుల కల్పన, విద్య, నైపుణ్యాభివృద్ధి కల్పన మరియు పొదుపులు ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారత కల్పించడం. ప్రకృతి సహజ వనరులైన గాలి, నీరు, భూమి, అటవీ సంపదలను సంరక్షించడం.
- గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, ప్రారిశుధ్యకార్యక్రమాలు మెరుగుపరచడం.
- విలువలతో కూడిన విద్యావిధానాల ద్వారా విద్యార్థుల మానసిక వికాసానికి కృషిచేయడం
- రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేయడం వారి సామర్థ్యాలను అభివృద్ధి పరచడం.
- సురక్షిత త్రాగునీటిని చౌక ధరకు గిరిజన కుటుంబాలకు అందించడం.

సాధించిన ఫలాలు:

- 4 మండలాల్లో 63 పంచాయితీలకు చెందిన 2000 మంది రైతులు సేంద్రీయ వ్యవసాయ సాగు, 15 చెక్ డ్యాంలు, 7 చెరువులు, 60 ఫామ్ పాండ్ ల నిర్మాణం.
- 7మండలాల్లో 12 సురక్షిత త్రాగునీటి ప్లాంట్ల ఏర్పాటు, 504 గ్రామాలకు కుళాయి నీటిని అందించడం.85 గ్రామాలను హరిత గ్రామాలుగా అభివృద్ధిపరచడం
- 990 మహిళలకు నైపుణ్యాభివృద్ధి చేసి స్వంత వ్యాపారాలు నిర్వహించుకునేలా  తోడ్పాటు అందించడం, 60 ఏకావసర సంఘాల స్థాపన మరియు బ్యాంకు ల ద్వారా పెట్టుబడి రుణం అందించడం
- 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు మరియు నిర్వహణ.
- 4 FPO ల ఏర్పాటు మరియు ఒక్కో FPO 1.5 కోట్ల వ్యాపారం చేయడం.
- రైతుల అవసరాలను తీర్చేందుకు 3 కలెక్షన్ సెంటర్ లు, మొబైల్ రూరల్ మార్ట్ వ్యాన్, కోల్డ్ స్టోరేజ్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్, పల్వరైజర్, పప్పు మిల్లు, నూనె మిల్లు, పసుపు పిండి మిల్లు ఏర్పాటు.

భవిష్యత్ ప్రణాళికలు:

- సాలూరు మండలం లోని 16 గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి పరచడం.
- బెల్లం పౌడర్ మరియు చాక్లెట్ తయారీ కేంద్రం ఏర్పాటు
- రక్త హీనత, అందత్వ నివారణకు ప్రతి ఇంటికి పెరడు తోటల నమూనా అమలు చేయడం.
- శిక్షణలు, సమావేశాల ద్వారా గిరిజన యువత సామర్థ్యాలను పెంచడం, ఉపాధి మార్గాలు చూపడం.
- FPO లను జాతీయ స్థాయి వనరుల కేంద్రంగా అభివృద్ధి చేయడం.
- మహిళాభ్యుదయానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం.
- గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం.
-

ప్రధాన సహాయకులు:
నాబార్డ్, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్, ICAD & APCBTMP, టాటా ట్రస్టు, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, లీ ఫార్మసీ లిమిటెడ్, స్వదేశీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, జలజీవన్ మిషన్, గూంజ్, రాష్ట్రీయ విద్యా మిషన్,  సమగ్ర శిక్ష మొదలగువారు.
ముఖ్య ప్రోత్సాహకులు: వ్యవసాయ పరిశోధనా కేంద్రం, విజయనగరం; RARS అనకాపల్లి; ICAR - IIMR, హైదరాబాద్; కృషి విజ్ఞాన కేంద్రం, రస్తాకుంటుబాయి.

మా నివేదన:
గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం, యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, శిశు మరణాలు తగ్గించడం, స్వచ్ఛ సుందర గ్రామాల నిర్మాణం, రైతుల శ్రేయస్సు కోసం ప్రాజెక్ట్ లు, గ్రాంట్లు, విరాళాలు అందించి సహకరించమనవి.


**దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ & మండలి**
**వీరసాగరం గ్రామం, బాడంగి మండలం,**
**విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా**
**ఫోన్: 9441253006**